## కొన్నూరు సర్పంచ్ కి నివాళులర్పించిన అఖిలపక్ష జిల్లా అధ్యక్షుడు...



**వనపర్తి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 6, (నేటి దర్శిని):**
వనపర్తి జిల్లా మదనపురం మండల పరిధిలోని కొన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంజన్న యాదవ్ మృతదేహాని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ సందర్శించి ఘన నివాళు లు అర్పించారు, కొత్తకోట పట్టణంలోని రాహుల్ హాస్పిటల్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు న్యాయవాది కే రాముల యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ నాకొండ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంత లక్ష్మయ్య యాదవ్, టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీ.టీ.సి సత్యం యాదవ్, ఆశన్న యాదవ్, పాలెం మాజీ ఉప సర్పంచ్ జయ రాములు కలిసి నివాళు లర్పించారు, అంజన్న యాదవ్ టిడిపి సీనియర్ నాయకుడిగా రావుల చంద్రశేఖర్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉండి సర్పంచిగా ఎన్నికై గ్రామ ప్రజలకు మరువలేని సేవలు చేశారు, ఆయన సేవలు మరువలేనివని సతీష్ యాదవ్ అన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్.. బాధిత కాంగ్రెస్ నేతకు ఆపన్నహస్తం



**దేవరకద్ర,సెప్టెంబర్ 6, (నేటి దర్శిని):**
దేవరకద్ర నియోజకవర్గం
అడ్డాకల్ మండలం తిమ్మాయపల్లి గ్రామంలో పల్లవి--వెంకటేష్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) హాజరై, నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించి, వారి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడు రమేష్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చికిత్సకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రజల సంతోషాల్లో భాగస్వామిగా, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఎమ్మెల్యే జీఎంఆర్ చూపుతున్న మానవతా దృక్పథంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి కుటుంబానికి తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే జీఎంఆర్ పేర్కొన్నారు.

## జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుర్రకథ బృందంచే హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన





**మలికిపురం, సెప్టెంబర్ 6, ( నేటి దర్శిని )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మార్కెట్ ప్రాంతం, కత్తిమాండా లక్కవరం మరియు బట్టెలంక ప్రాంతాలలోహెచ్ ఐ వి మరియు ఎయిడ్స్ పై గొర్రెల కృష్ణ బుర్రకథ బృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దిశా,జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ మరియు చేంజెస్ సి ఎస్ సి దిశా లింక్ వర్కర్స్ అమలాపురం సంయుక్త ఆదర్యంలో హెచ్ ఐ వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, దిశా, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, లింక్ వర్కర్స్ మరియు చేంజెస్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి కాంపెయిన్ లో భాగంగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై, క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఏ విధంగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ చట్టం 2017,ఏ ఆర్ టి మందులు,ఏపీ సాక్స్ యాప్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ జి శ్రీను సంస్థ సిబ్బంది ఔట్రీచ్ వర్కర్ కుంచె శ్రీనివాస్ పీర్ ఎడ్యుకేటర్ వై. షణ్ముఖ్, చేంజెస్ కేర్ అండ్ సపోర్ట్ సిబ్బంది రాజ్యలక్ష్మి దిశా లింక్ వర్కర్స్ సిబ్బంది దొంగ లక్ష్మి కుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1336వ రోజుకు చేరిన లయన్ కె లక్ష్మయ్య బ్రహ్మార్పన్ లయన్స్ ఉచిత భోజన పథకం





**తాళ్ళరేవు, సెప్టెంబర్ 6, ( నేటి దర్శిని )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరాటంకంగా ప్రతిరోజు కొనసాగుతున్న లయన్ కె లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకం మొదలై ఆదివారం నాటికి 1336 వ రోజుకు చేరుకుంది.అన్నదాత కురంగేశ్వర లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ బిళ్ళకుర్తి జయ వివేక రెడ్డి( కెనడా)పుట్టినరోజు సందర్భంగా ఆయన భార్య లయన్ సత్య పావని,కుమార్తె నిర్విలాశ్రీత ,తాతయ్య, నానమ్మ లయన్ శ్రీనివాసరెడ్డి ,విజయ లావణ్యచే అభాగ్యులకు భోజనములు, మజా డ్రింక్స్ ఏర్పాటు చేశారు.వీరికి ఆ అభాగ్యుల ఆశీస్సులు , వీరి సేవా దృక్పథానికి,లయన్ వివేక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా లయన్స్ సభ్యులు ప్రత్యేక శుభాభినందనలు, శుభాశీస్సులు తెలియజేశారు.

# మంత్రి సమక్షంలో భారీగా టీడీపీలోకి చేరికలు

### వైసీపీకి వీడ్కోలు పలికి సైకిల్ ఎక్కిన వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ జాగటి బాల పక్కీరయ్య గౌడ్ (తిక్కన్న)



**నంద్యాల ప్రతినిధిసెప్టెంబర్ 6, (నేటి దర్శిని):**
రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో వైసీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో నంద్యాల నూనెపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ జాగటి బాల పక్కీరయ్య గౌడ్ (తిక్కన్న), వారి సోదరులు, కుమారులతో పాటు పెద్ద సంఖ్యలో 500 మంది అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చేరికల కార్యక్రమానికి ముందు నూనెపల్లె జిలేబి సెంటర్ నుంచి మంచినీళ్ల బావి మీదుగా మారుతి నగర్ వరకు టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేలుళ్లు, నినాదాల నడుమ ర్యాలీ ఆద్యంతం కోలాహలంగా సాగింది. అనంతరం నూనెపల్లె మారుతి నగర్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు . ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు, న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. టీడీపీలో చేరిన జాగటి బాల పక్కీరయ్య గౌడ్ (తిక్కన్న) మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి ఫరూక్ గారి సహకారంతో ప్రాంతీయ అభివృద్ధికి పూర్తి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్, శ్రీదేవి, మిద్దె ఉసేని, బాబుల్లా , మనీష్ రెడ్డి, చాబోలు ఇలియాజ్, గుద్దేటి వెంకటేశ్వర్లు, సాయిరాం రాయల్, జెపి, బ్యాంకు తిమ్మయ్య, రమణయ్య గౌడ్, దస్తగిరి, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## భగవద్గీత బోధనలు జీవితానికి మార్గదర్శకం



**కర్నూలు సెప్టెంబర్ 6, (నేటి దర్శిని):**
భగవద్గీతలోని బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పూజ్యశ్రీ గోవింద ప్రభు అన్నారు. భగవద్గీత ప్రవచన కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పెద్ద పార్కు సమీపంలోని ఇస్కాన్ ఆలయంలో ఆయన భగవద్గీతలోని ఆధ్యాత్మిక, తాత్విక అంశాలను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా గోవింద ప్రభు మాట్లాడుతూ.. జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖదుఃఖాలను సమభావంతో స్వీకరిస్తూ ధర్మబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. కర్తవ్యాన్ని నిష్ఠతో నిర్వహిస్తూ ఫలితాన్ని భగవంతునిపై ఉంచినప్పుడు మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని వివరించారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి అందించిన సందేశాలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాసంగికమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు సత్ప్రవర్తన, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రవచనాన్ని భక్తులు శ్రద్ధగా ఆలకించారు. కార్యక్రమంలో భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్‌లో కర్నూలు పోలీసుల సత్తా



**కర్నూలు, సెప్టెంబర్ 6, (నేటి దర్శిని):**
ఏపీ స్టేట్ స్పోర్ట్స్ అండ్ డ్యూటీ మీట్‌లో ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో కర్నూలు రేంజ్ పోలీసు బృందం రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక పోటీల్లో కర్నూలు రేంజ్ బృందం ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచింది. నేరాల దర్యాప్తులో ఫోరెన్సిక్ సైన్స్, శాస్త్రీయ ఆధారాల సేకరణ, విశ్లేషణ వంటి అంశాల్లో బృందం చూపిన ప్రతిభకు ఈ విజయం నిదర్శనంగా నిలిచింది. ఈ పోటీల్లో కర్నూలు రేంజ్ తరఫున ఎస్ఐ షమీర్ బాషా పాల్గొని బృందం విజయానికి కృషి చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కర్నూలు రేంజ్ పోలీసులకు రన్నరప్ ట్రోఫీ దక్కడం పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర దర్యాప్తులో సమర్థంగా వినియోగించడంలో కర్నూలు పోలీసులు ముందంజలో ఉన్నారనడానికి ఈ ఘనత నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

# అమలాపురం వేదికగా అపరిష్కృత సమస్యలపై ఆక్వా ఆక్రందన





**రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి ఉద్యమ కార్యచరణ కోసం సమావేశాల్లో నాయకులు బిజీ బిజీ**

**అమలాపురం, సెప్టెంబర్ 6, (నేటి దర్శిని):**
వరుస నష్టాలతో సతమతమవుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆక్వారైతులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో మరోసారి రాష్ట్ర స్థాయి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ కార్యచరణ కోసం ఈనెల 7న ఛలో అమలాపురం కార్యక్రమాన్ని ప్రకటించారు. ఆక్వా పరిశ్రమ ఉన్న నెల్లూరు జిల్లా నుంచి శ్రీకాకుళం వరకు ఆక్వా రైతు నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అమలాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఉద్యమ కార్యచరణ ప్రకటించనున్నట్లు ఆక్వా రైతులు వెల్లడించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి త్సవటపల్లి నాగభూషణం అధ్యక్షతన అమలాపురంలో సమావేశమైన ఆక్వా రైతు నాయకులు ఈనెల 7న నిర్వహించే ఛలో అమలాపురం కార్యక్రమంపై చర్చించారు. ఈసందర్భంగా ఆక్వా రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ ఆక్వా రంగంలో రైతులు ఎదుర్కొంటున్న వరుస నష్టాలకు ఆక్వా రంగంలో సిండికేట్ వ్యవస్థ, దళారులేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సిండికేట్ వ్యవస్థ ప్రభుత్వాన్ని సైతం కనుసన్నల్లో ఉంచుకుని ఆక్వా రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఈ నెల 7న ఛలో అమలాపురం కార్యక్రమం ద్వారా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు ఆక్వారంగ నాయకులు తరలిరావాలని కోరారు. ఛలో అమలాపురం కార్యక్రమం ద్వారా ఆక్వారైతులకు జరుగుతోన్న అన్యాయంపై చర్చించి, నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్ర ఆక్వా రైతు సంఘం కమిటీ నాయకులు యాళ్ల వెంకటానందం మాట్లాడుతూ ప్రస్తుతం ఆక్వారైతుల పరిస్థితి ఆపరేషన్ సక్సస్ పేషెంట్ డెడ్ అన్న చందంగా మారిందని విమర్శించారు. ఆక్వారైతులు తీవ్ర నష్టాల్లోఉన్న ఈ సమయంలో ప్రభుత్వం ఆక్వా రంగాన్ని శాసిస్తున్న సిండికేట్ వ్యవస్థపై ఉక్కుపాదం మోపకపోతే రైతులు పూర్తిగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. మరో ఆక్వా రాష్ట్ర రైతు సంఘ కమిటీ నాయకులు అల్లూరి రమేష్ రాజు మాట్లాడుతూ అప్సడా చట్టం రైతులకా లేక ఆక్వా పరిశ్రమను శాసిస్తోన్న ఆక్వారంగ పరిశ్రమదారులకు వర్తించాదా అంటూ ప్రశ్నించారు.మరో రాష్ట్ర కమిటీ నాయకుడు దాట్ల పృధ్వీరాజు మాట్లాడుతూ ఆక్వారైతులు వరుస నష్టాలనుంచి బయటపడాలంటే తమను తాము కాపాడుకునేందుకు అంతా ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో కోనసీమ జిల్లా కార్యదర్శి త్సవటపల్లి మణికంఠ, త్సవటపల్లి నాగేంద్ర, మేడిద శంకరం, మోటూరి నాని, మోటూరి కిరణ్, రుద్రరాజు కాశీరాజు, త్సవటపల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశాన్ని నిర్వహణకు పోలీస్ శాఖ అనుమతి కోసం డీఎస్పీని కలిశారు.ఆక్వా సమస్యలను శాసనసభ విప్ మరియు ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజుకుసైతం వివరించి,ప్రభుత్వపరంగా సహకరించమని కోరామని రాష్ట్రఆక్వా రైతుల సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, కార్యదర్శి త్సవటపల్లి నాగభూషణం,సభ్యులు అల్లూరి రమేష్ రాజు తెలియజేశారు.

